

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 9 మార్చి 2026 పేజీలు 8


## రైతులకు తాగునీరు అందించే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**- త్వరలోనే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం**

**- ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రింద బిర్జు నిర్మాణం పనులు కొనసాగుతున్న సందర్భంగా మంత్రిగారికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే**

**ధరూర్ సూర్య న్యూస్:** హైదరాబాద్ నందు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జల సౌదా నందు నీటిపారుదల పై ఉమ్మడి మహబూబునగర్ జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, వాటికీ శ్రీహరి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలులి నీటిపారుదల శాఖ అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ఉన్న రిజర్వాయర్లను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు పంటలకు కావాల్సిన సాగునీటి గురించి ప్రభుత్వం రానున్న ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే చర్యలను చేపట్టి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంటలకు సరైన సమయంలో దశలవారీగా నీటిని విడుదల చేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి ద్వారా జూరాలకు నీటిని విడుదల చేసి రైతులకు పంటలకు ఎలాంటి ఇబ్బంది



లేకుండా ప్రయత్నం చేసి అలాగే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి అయ్యే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గద్వాల ప్రాంతంలోని నెట్టెంపాడు, గుడ్డం దొడ్డి రిజర్వాయర్ నీటి సామర్థ్యాన్ని 15 టీఎంసీలు అని పెంచాలి ర్యాలంపాడు రిజర్వాయర్ నీటి సామర్థ్యాన్ని 10 టీఎంసీలకు పెంచాలని త్వరలోనే జీవోను జారీచేసి పనులను ప్రారంభించి ఎలాంటి లీకేజీ లేకుండా నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లకు కాలువలకు నీటిని విడుదల చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా ఇటీవలే



ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కింద బ్రిడ్జి నిర్మాణం పనులను త్వరగా పూర్తి అయ్యే విధంగా ప్రయత్నం చేసి బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తామని అని తెలిపారు.అధికారులు నాయకులు సమన్వయంతో పనిచేసినప్పుడే రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కావడం సాధ్యమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల ప్రాంతం నడిగడ్డ ప్రాంతం రెండు నదుల మధ్యలో గద్వాల ప్రాంతం ఉన్న మా ప్రాంతంలో నీటి సమస్య ఉన్నది. గట్టు మండలంలోని గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు పథకం నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేసి గట్టు ప్రాంత ప్రజలకు రైతులకు రెండు పంటలకు సరిపడా నీళ్లను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అదేవిధంగా గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ ర్యాలంపాడు రిజర్వాయర్లు నీటి సామర్థ్యాలను పెంచి రైతులకు ఎలాంటి సమయంలో కూడా నీటి సమస్యల లేకుండా రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి అదేవిధంగా కొన్ని చిన్న చిన్న లీకేజీల సమస్యలను కూడా త్వరగా పరిష్కరించి వాటిని భవిష్యత్తులో పునరావతం కాకుండా పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి నీటి సామర్థ్యాన్ని పెంచి ప్రాంత రైతాంగానికి సాగనీటిని అందించాలని కోరారు. నీళ్లు రావడం వల్ల నడిగడ్డ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుంది అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ క్రింద బ్రిడ్జి నిర్మాణం పనులను త్వరగా పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణపు పనులను ముగిసింది ప్రజలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కృషి చేయాలని కోరారు. గద్వాల బ్రిడ్జి నిర్మాణం నిధులు కేటాయించి పనులను ప్రారంభించిన సందర్భంగా గద్వాల నియోజకవర్గ రైతాంగం ప్రజల తరపున రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులుకి జిల్లా మంత్రి వర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే వెంటనే జిల్లా సీనియర్ నాయకులు పటలే ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బాలికకు హెచ్ పి వి వ్యాక్సిన్ :

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 14 సంవత్సరాలు పూర్తై 15 సంవత్సరాలు పూర్తి కాని బాలికలకు హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన ప్రతి బాలికకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించడం ఎంతో అవసరమని, ఇది భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించేందుకు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కృష్ణ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా. గణేష్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్,డా. విద్య, డా. రాజు, స్థానిక వైద్యాధికారులు డా. రాఘవేందర్, డా. రమ్యతో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయాలను కొనసాగిద్దాం..

**- ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**






**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయాలను కొనసాగిద్దామని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యే తో పాటు గద్దర్ కూతురు, రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ శ్రామికులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి గద్దర్ అని ఆయన సేవలను కొనియాడారు. గద్దర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా పోరాడిన గొప్ప వ్యక్తి గద్దరని ఆయన కొనియాడారు. గత పాలకులు గద్దర్ కు తగిన గుర్తింపు ఇవ్వలేదని తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం వెన్నెల మాట్లాడుతూ మా నాన్నగారి సేవలను స్మరించుకుంటూ విగ్రహాన్ని నెలకొల్పడం గొప్ప విషయమని నిర్వాహకులను అభినందించారు. విగ్రహావిష్కరణ సందర్భంగా కళాకారుల ఆటపాటలు అందరిని ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల , వైస్ చైర్మన్ శాన్ వాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ శర్మ, జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్, కమిటీ సభ్యులు, కళాకారులు. అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య రంగంలో మహిళల పాత్ర మరింతగా బలపడాలి

**- గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్పీవీ టికాలు తప్పనిసరి,**

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** బాలికల ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతోనే వారిలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు హెచ్పీవీ (హ్యూమన్ పాపిల్లోమ వైరస్) వ్యాక్సిన్ ను అందజేస్తున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా, జిల్లా కేంద్ర ప్రభుత్వ జర్నల్ ఆసుపత్రిలో 14 ఏళ్ల బాలికలకు హెచ్పీవీ టీకాల కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ప్రారంభించారు. బాలికల్లో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ఈ టీకాలు ఉద్దేశించబడ్డాయని. జిల్లాలో మొత్తం 5,267 మంది 14 ఏళ్ల బాలికలు ఉండగా, నేటి మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు వెయ్యనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ తమ బాలికలకు తప్పనిసరిగా టికాలు వేయించాలని సూచించారు. ఈ వ్యాక్సిన్ కొత్తది కాదని, 2006 సంవత్సరం నుంచి దీనిని ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టారని, ఇందుకు సంబంధించి 1,772 డోసుల వ్యాక్సిన్ జిల్లాకు చేరినట్లు తెలిపారు. 14 సంవత్సరాల వయసు నిండిన



బాలికలకు మాత్రమే వైద్యుల పర్యవేక్ష ణలో వ్యాక్సిన్ వేయనున్నారని ఆయన తెలిపారు. జనరల్ ఆసుపత్రి నాగర్ కర్నూల్, సివిల్ ఆసుపత్రులు కల్వకుర్తి,అమ్రాబాద్, ఉప్పునుంతల, లింగాల ఏరియా ఆసుపత్రులు అచ్చంపేట, కొల్లాపూర్ లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఎన్ఎంలను సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జర్నల్ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎన్ఎం సేవలను కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా ఆరోగ్య కార్యకర్తలైన ఆశా వర్కర్లకు చీరలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో మహిళల పాత్ర మరింత బలపడాలని, వారి సేవలు మరింతగా గుర్తింపు తెచ్చేలా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆరోగ్య సంరక్షణా కార్యక్రమాలతో పాటు సమాజానికి చేసే సేవలను గుర్తు చేసుకుని ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేఖర్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రోహిత్, అధికారులు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పివి వ్యాక్సినేషన్ తో బాలికల జీవితానికి భరోసా..



**కోస్గి సూర్య న్యూస్:** హెచ్ పివి టీకా తో బాలికల జీవితానికి భరోసా కల్పించే ఉద్దేశ్యం తోనే 14 ఏళ్ల బాలికలకు టీకా అందిస్తున్నాట్లు కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్ లు అన్నారు. ఆదివారం కోస్గి కమ్యూనిటీ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా అందజేస్తున్న హెచ్ పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాలికల ,భవిష్యత్తుకు భరోసాగా గర్భాశయ క్యాన్సర్ నివారణే లక్ష్యంగా ముందు జాగ్రత్త తో బాలికలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత హెచ్ పివి వ్యాక్సినేషన్ చేపట్టడం గొప్ప పరిణామం అన్నారు. భవిష్యత్తులో బాలికలు ఆరోగ్యపరంగా క్యాన్సర్ బారిన పడకుండ,గర్భాశయ క్యాన్సర్ కు కారణం హ్యూమన్ పాపిలోమా వైరస్ అని, గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు బాలికలకు ఉచిత హెచ్ పివి వ్యాక్సినేషన్ చేపట్టారన్నారు. 14 ఏళ్ల బాలికలు తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అందుకు తల్లిదండ్రులు తమ బిడ్డలను వ్యాక్సినేషన్ తీసుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ జయచంద్ర మోహన్ , జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ బిక్షపతి, డాక్టర్లు శ్వేత,తరుణ్ , కిష్టమ్మ ,కాంగ్రెస్ నాయకులు బాలేష్, ఫెరోజ్ , వేపూరు వెంకట రాములు , విజయ్ కుమార్ ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా తాడులాగు పోటీలు ప్రారంభించిన బి.గోపాలం...



**మక్తల్ సూర్య న్యూస్ :** మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా తగ్ఆఫ్ వార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.గోపాలం, ప్రధాన కార్యదర్శి బి. దీప ఆధ్వర్యంలో ఈ నెల 8న సాయి జ్యోతి ఉన్నత పాఠశాల మక్తల్ నందు మహిళలకు, బాలికలకు ఓపెన్ టు ఆల్ తగ్ ఆఫ్ వార్ పోటీలను క్రీడా కారిణులను బి.గోపాలం , జిల్లా కార్యదర్శి బి. దీప పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను ప్రోత్సహించి, గౌరవించాలని ఈ క్రీడలను నిర్వహిస్తున్నామని, ఈ తాడు లాగు పోటీలలో జిల్లా నలుమూలల నుండి 16 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో పీడీలు బీ.రూప, మీనా కుమారి, బి. శిల్ప, బి .పుష్ప, అనిత, అలివేలమ్మ, స్వప్న, అవంతి, చంద్రకళ, అనూష ,బి భాస్కర్, సిద్ధి లింగయ్య రాఘవేంద్రరావు, సురేందర్, అంజయ్య చారి, రాము, జానకి రాములు, శ్రీనివాసులు, చరణ్, 150 మంది మహిళలు బాలికలు పాల్గొన్నారు. పదిమంది మహిళలను బిగోపాలం ఘనంగా సన్మానించి అభినందించారు. బి.గోపాలం 70వ జన్మదిన నాన్ని పురస్కరించుకొని ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు.

## త్వరలో కొడంగల్ నియోజకవర్గం నుండి జనసేనపార్టీలోకి చేరికలు...

### మక్తల్ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్...

### మర్యాదపూర్వకంగా కలిసిన కొడంగల్ యువకులు...



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని జనసేనపార్టీ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గ యువకులు జనసేనపార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ తెలంగాణలో కూడా ఆదరణ పెరుగుతున్న తరుణం లో తమ వంతుగా కొడంగల్ నియోజకవర్గం లో కూడా పార్టీ బలోపేతం చేయాలనే తపనతో పలు పార్టీ ల వ్యవహారం నచ్చక సిద్ధాంత పరంగా విసుగు చెంది మాకు జనసేన పార్టీ లో భవిష్యత్ ఉందని నమ్మి తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యుల డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో అరుణ్ కుమార్ గౌడ్ అశోక్ కుమార్ మోనేష్ చారి తదితరులుకు పార్టీ కండువా కప్పి జనసేనపార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. డాక్టర్ మణికంఠ గౌడ్, అరుణ్ కుమార్ గౌడ్, మాట్లాడుతూ త్వరలో కొడంగల్ నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం లో ఉమేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొర్రం తరలిస్తున్న రెండు టిప్పర్ల పట్టివేత: ధన్వాడ ఎస్సై వెంకటేష్ గౌడ్



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మనిపూర్ తాండ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొర్రం మట్టి తరలిస్తున్న ఒక టిప్పర్ ను, ధన్వాడ టౌన్ లో మరొక మొర్రం టిప్పర్ ను ధన్వాడ పోలీసులు గుర్తించి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి సంబంధిత వ్యక్తులు డి. ఆంజనేయులు, కే. ఆంజనేయులు ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మొర్రం మట్టి తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు.

## అక్రమంగా తరలిస్తున్న 16 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం: ధన్వాడ ఎస్సై వెంకటేష్ గౌడ్.



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని గోటూర్ గ్రామ శివారులో అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక బొలెరో వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా, బాలరాజు అనే వ్యక్తికి చెందిన బొలెరో వాహనంలో సుమారు 16 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి వెంటనే బియ్యం మరియు వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం డిటి పంచనామా నిర్వహించి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వం పేదలకు అందించే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం లేదా తరలించడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండలంలోని మంది పల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు కబడ్డీ పోటీలను సర్పంచ్, ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి, నరేష్ ప్రారంభించారు. మహిళలు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఈ పోటీలను ఆసక్తిగా వీక్షిస్తూ మహిళలను ఉత్సాహపరిచారు. మహిళలు తమ ప్రతిభను చూపించు ఉత్సాహంగా ఆటలో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో జయశ్రీ, జానకమ్మ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎంబి సీయోను చర్చ్ లో మహిళా దినోత్సవం మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణించాలి



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** మహిళలు అన్ని రంగాల్లో చైతన్యవంతులై ముందుకు రాణించాలని స్థానిక పాస్టరమ్మ జమిమా గిద్యోను అన్నారు, ఆదివారం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చిన్న చింతకుంట, మండల కేంద్రంలో నీ యం.బి.సీయోను చర్చి లో ఆరాధన కార్యక్రమం అనంతరం అంతర్ జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పాస్టరమ్మ ఎ.ఎస్.జెమిమా గిద్యోన్ మరియు వృద్ధ స్త్రీ లను సంఘ కాపరి, చైర్మన్, కౌన్సిల్ వారు స్త్రీ కమిటీ ఆధ్వర్యంలో శాలువాల తో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజం లో ఉన్న మహిళలు అన్ని రంగాలలో ముందుకు రాణించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి, చైర్మన్, కౌన్సిల్ స్త్రీల కమిటీ, సంఘ కమిటీ, పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**పాలమూరు సూర్య న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం నగరంలోని ఆయా మహిళ సంఘాలు, కార్మిక ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. – ఐద్వా ,సిఐటియు, టీపీఎస్ కె ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో మహిళా హక్కుల సాధన అంశం పై ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ హేమలత అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వి.పద్మ, టిపిఎస్కే జిల్లా కార్యదర్శి వీ.కురుమూర్తి మాట్లాడారు. రాజకీయ ఆర్థిక సామాజిక సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి సాధించడమే మహిళా సాధికారత అన్నారు. 1910లో శ్రామిక మహిళలు, 18 గంటల పని దినానికి,వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి 8 గంటల పని దినాన్ని సాధించుకోవడం వల్ల అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. మహిళలు ఆస్తి హక్కు,రాజకీయ హక్కు, ఉపాధి హక్కు అమలు కోసం నిరంతరం పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్,బొల్లె చంద్రకాంత్,రాజ్ కుమార్,కడియాల మోహన్ ఖయ్యూం జ్యోతి విజయ బండి చంద్రమ్మ పాల్గొన్నారు. కేవిపిఎస్ ఆధ్వర్యంలో.. నగరంలోని కలెక్టర్ బంగ్లా దగ్గర ఉన్న ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కురుమయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సెమినార్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల శ్రమ విలువ కు గుర్తింపు ఇవ్వాలని,ఆత్మ గౌరవంతో జీవించే అవకాశం కల్పించాలనే స్ఫూర్తితో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశంలో మనువాదం వేల ఏళ్లుగా మహిళను మనిషిగా చూడలేదని,ద్వితీయ శ్రేణి పౌరురాలిగా చూడటం సరికాదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హిందూ కోడ్ బిల్లులో చూపిన విధంగా సమాజంలో తలెత్తుకొని బ్రతికే సమానత్వ హక్కు కల్పించాలన్నారు. విద్యార్థినిలు శ్రద్ధగా చదువుకోవాలని, ఆరోగ్యపరమైన సమస్యలపై తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు. కార్యక్రమం అనంతరం వసతిగృహధికారిని మాధవి, హాస్పిటల్ ఆర్ ఎం ఓ శిరీషను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు, వర్కర్లు మంగమ్మ, దేవి, లక్ష్మి, కవిత, పాల్గొన్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**దేవరకద్ర సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వశీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు దేవరకద్ర మున్సిపాలిటీ పరిధి లో గల 5,6,11 వార్డులలో రోజు వారి చెత్త సేకరణ మరియు తడి,పొడి, హానికరమైన చెత్తను ఇంటి దగ్గర వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలని కాలనీ వాసులు అవగాహన కార్యక్రమం తో పాటు శానిటేషన్ పనులు మురికి కాలువలు పూడిక తీయుట, మరియు వాటర్ బోర్ రిపేర్ చేయుట పనులను పరిశీలించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమయంతి. గోవర్ధన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి. వైస్ చైర్మన్,వార్డ్ కౌన్సిలర్స్ దొబ్బలి అంజలి, గోపి. మాధవి,మున్సిపల్ కమిషనర్ గారు , శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాజేష్ ,శంకర్ వర్క్ ఇన్స్పెక్టర్, శశి కుమార్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని జంగమయ్య పల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు మురుగని రవి లావణ్యలు ఈనెల 5వ,తేదీన అప్పుల బాధ తాళలేక ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా భార్య లావణ్య అక్కడికక్కడే మృతి చెందింది,భర్త రవి అపస్మారక స్థితిలో ఉండగా జిల్లా ఆసుపత్రికి తరలించారు. కాగా మెరుగైన చికిత్స నిమిత్తం రవిని హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ఆదివారం రవి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలపడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం..



**కోస్గి సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఆదివారం నూతన ఇళ్లు ప్రారంభం కోస్గి మున్సిపల్ పరిధిలోని బహర్ పేట్ 11వ వార్డులో నిర్వహించారు. కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్, నారాయణపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ వార్ల విజయకుమార్, కోస్గి మండలాధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి లు ఇందిరమ్మ లబ్ధిదారుడు ఈశ్వరమ్మ కు ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో నూతన గృహప్రవేశం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇళ్లు లేని నిరుపేదలకు కొత్త ఇళ్లు మంజూరు చేయడంతో పట్టణంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా వార్డు కౌన్సిలర్ గాయత్రి బాలేష్,కోస్గి టౌన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఫిరోజ్, దేవాదాయ కమిటీ సభ్యులు వేపూరు వెంకట్ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన.. పల్లె ప్రగతి ప్రణాళిక. గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలి. అందరూ భాగస్వాములు కావాలి. జెడ్పి సీఈవో వెంకటరెడ్డి..



**దేవరకద్ర సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా జెడ్పి సీఈవో వెంకటరెడ్డి కోరారు. ఆదివారము మండల పరిధిలోని గురకొండ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలో ప్రతి ఒక్కరు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి ప్రతి ఒక మహిళకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ వెంకట్ రాములు, గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహంలో ఘనంగా మహిళా దినోత్సవం



**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహధికారిని మాధవి, జనరల్ ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ శిరీష తో కలిసి సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన నలుగురు విద్యార్థినీలకు, వసతి గృహ వర్కర్లకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని,అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణంలోని న్యూ నోబెల్ టాలెంట్ స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం తరపున ఘనంగా హ సన్మానించారు. మహిళలు లేకపోతే సృష్టి లేదని, ప్రతి విజయంలో మహిళల పాత్ర ఖచ్చితంగా ఉంటుందని వివరించారు. మహిళలకు మరింతగా అవకాశాలు కల్పించి, అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సాహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ డాక్టర్ శ్రీరామ్, కరస్పెండెంట్ టి. నాగరాజు,ప్రిన్సిపల్ ఆనంద్ కుమార్ , డైరెక్టర్ లింగప్ప , మహిళాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి



**దామరగిద్ద సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల పరిధిలోని ఉద్మలగిద్ద గ్రామంలో సిపియం పార్టీ ఆధ్వర్యంలో వంట గ్యాస్ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా సిపియం కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ ధరలు పెంచడం అన్యాయమని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కానుకగా ఈ ధరలు పెంచారని ఎద్దేవా చేశారు. పేద ప్రజలు వాడుకునే గృహ సిలిండర్ ధరను కేంద్రప్రభుత్వం 60 రూపాయలు పెంచారని కమర్షియల్ హోటల్లో వాడుకునేటువంటి సిలిండర్ ధర 120 రూపాయలు పెంచారని ఈ పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకొని సాధారణ జనానికి న్యాయం చేయాలని లేనిచో కేంద్ర బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మిరెడ్డి,వీరప్ప, సిపియం గ్రామ కార్యదర్శి ప్రకాష్,హన్మంతు, జల్లప్ప,వెంకటప్ప,బుగ్గేష్,నరేష్,మహిళా సంఘం నాయకురాలు దానమ్మ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు జర్నలిస్టు కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవం

**- సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరి గౌరవించుకుందాం**



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలని అన్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. 8 దశాబ్దాలు చరిత్రను వెంకటనరసమ్మ మాట్లాడుతూ స్త్రీ శక్తి సృష్టికి మూలమైన ఆది పరాశక్తి ఆట బొమ్మ కాదు ఆరాధించదగిన దేవతామూర్తి అని గుర్తు చేశారు. కంటికి రెప్పలా కాపలా కాస్తూకంటి పాపలా దారిని చూపే త్యాగమూర్తి గా ప్రతిబింబించాలన్నారు. నిరంతరం నీడలా వెన్నంటి ఉంటూ వనితగా వాత్సల్యాన్ని కూడకట్టుకుంటూ మగవారి కీర్తి ప్రతిష్టతలు పెంపొందించుకుంటూ మానవ జాతిలో సగ భాగం గా నిలిచామని అన్నారు. అలసట తెలియని సహన శీలివి ప్రతినిత్యం సూర్యుని కంటే ముందే మేల్కొనే శ్రమజీవిలా కుటుంబానికి నిత్యం వెలుగులు పంచే చందమామాగా వేదనలు దాచి అమృతాన్ని పంచి సృష్టికి మూలమైతిమంటు గుర్తు చేశారు. కష్టాలను కడుపులో దాచుకుని కలత చెందని కరుణామూర్తి,కల్ప తరువు, జగన్మాతగా సమాజంలోని మహిళలందరూ కీర్తించబడాలని దీవించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా సుధాకర్ గౌడ్..



**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గం కొలువుదిరింది. ఆదివారం మండలంలోని సర్పంచులు కోస్గి మండల కేంద్రంలో సమావేశమై సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ముంగిమల్ల గ్రామ సర్పంచ్ సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షురాలుగా మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ అర్చనలను ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా బోల్వాన్పల్లి గ్రామ సర్పంచ్ ఎల్పటి వెంకటయ్య, కార్యదర్శిగా పీ సి తాండ గ్రామ సర్పంచ్ గోపాల్ నాయక్ , సహాయ కార్యవర్గ సభ్యులుగా తోగాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, నాచారం గ్రామ సర్పంచ్ రేణుక లుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని కోస్గి మున్సిపాలిటీ చైర్మన్ నాగులపల్లి నరేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి లు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు బిజ్జారం సర్పంచ్ విద్యాసాగర్, సర్జ ఖాన్ పేట్ సర్పంచ్ మౌనిక, చంద్రవంచ సర్పంచ్ విద్యావతి, ముక్తిపాడు సర్పంచ్ విద్యవతమ్మ, చెన్నారం సర్పంచ్ కృష్ణయ్య, కొత్తపల్లి సర్పంచ్ హనుమయ్య, ముశ్రీఫా సర్పంచ్ వెంకటమ్మ లు పాల్గొన్నారు.

## శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవా కార్యక్రమాలు



**ఐజ సూర్య న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాంతినగర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం రెండో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా ఆదివారం కిష్టాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు "పచ్చదనం - పరిశుభ్రత" కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలోని మొక్కలకు పాదులు చేసి, ట్యాంకర్ ద్వారా నీరు పట్టారు. అదేవిధంగా చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయమణి నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా భావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. రఘువీందర్, అధ్యాపకులు ఎన్. చంద్రశేఖర్, కె. ప్రదీప్ కుమార్, ఉప సర్పంచ్ రవికుమార్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మహిళలకు హక్కులతో విముక్తి జరగాలి

**- మహిళలను సత్కరించిన సిపిఐఎం**
**మాట్లాడిన మండల కార్యదర్శి వెంకట్రాములు**



**మదనపురం సూర్య న్యూస్ :** మహిళలకు హక్కులతో పాటు విముక్తి జరగాలని సిపిఐ ఎం మండల కార్యదర్శి వెంకట్రాములన్నారు. మదనాపురం మండల కేంద్రంలో ఆదివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహిళలను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. తల్లి ఒడిని ప్రారంభించుకొని జీవనశైలి ముగించేంతవరకు మహిళా ప్రాముఖ్యత ఎంతో ఉంటుందన్నారు. నేటికీ సమాజంలో వివక్షతకు గురవుతూ, చట్టపరమైన రక్షణ పొందలేక సామాజిక కట్టుబాట్ల నిబంధనల నడుమ జీవిస్తున్నారన్నారు. వీటన్నిటిని కూడా ఎదుర్కొని ఎన్నో రంగాల్లో మహిళలు విజయాలను చేపట్టారన్నారు. లింగ సమానత్వం,మహిళా హక్కుల గురించి అవగాహన కల్పించడంతోపాటు స్త్రీలు ఎదుర్కొనే వివక్ష,అసమాన అవకాశాలు, లింగ ఆధారిత హింస లాంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మదనాపురం సర్పంచ్ శారద రామకృష్ణ మాట్లాడుతూ..నేటి సమాజంలో మంచిగా చదువుకొని,విద్యా,ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాలలో మహిళలు ఉన్నతంగా ఎదగాలన్నారు. మహిళలకు కేటాయించిన హక్కులను ప్రభుత్వాలు సాధికారత తప్పు చేయాలని సూచించారు. నేటి సమాజంలో ఆడబిడ్డ అంటే భయంగా ఉండాల్సి వస్తుందని వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కోటకొండ వెంకటేష్, ఎస్పీఆర్డి రాష్ట్ర నాయకులు కోటకొండ చెన్నయ్య,మండల నాయకులు చంద్రాయుడు, మహిళలు పాల్గొన్నారు.

## అయిజలో ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ శిబిరాలు



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు ఆదివారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగిన ఈ శిక్షణలో మండల వ్యాప్తంగా ఉన్న 269 మంది వార్డు సభ్యులకు మూడు బ్యాచ్‌లుగా విభజించి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం, బ్రైట్ స్టార్ స్కూల్, మరియు ఉత్తనూర్ రైతువేదికలను కేంద్రాలుగా చేసుకుని ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. గ్రామ పంచాయతీల నిర్వహణ, వార్డుల అభివృద్ధిలో సభ్యుల పాత్ర, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. శిక్షణ ముగింపు సందర్భంగా ఎంపీడీఓ ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు ధృవీకరణ పత్రాలను (సర్టిఫికెట్లను) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సభ్యులు తమ పరిధిలోని ప్రజా సమస్యలను గుర్తించి, అభివృద్ధి పనుల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, శిక్షకులు మరియు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేజ్ యూనివర్సిటీ టెక్నికల్ అఫీషియల్ గా డాక్టర్ ఎం రామ్మోహన్ గౌడ్



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండలానికి చెందిన డా. ఎం. రామ్ మోహన్ గౌడ్ జాతీయ స్థాయిలో మరో గొప్ప గుర్తింపు పొందారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ నగరంలో ఉన్న సెజ్ యూనివర్సిటీలో మార్చి 9 నుండి 13, 2026 వరకు నిర్వహించబడుతున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పురుషుల నెట్‌బాల్ టోర్నమెంట్ కు డా. ఎం. రామ్ మోహన్ గౌడ్ ని టెక్నికల్ ఆఫిషియల్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామంలో ఆనందం నెలకొంది. ఈ ఘనత సాధించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ జ్యోతి రామచందర్ మరియు అమేచ్యూర్ నారాయణపేట నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. రమేష్ ప్రిన్సిపల్ ఎం రాజారామ్, డా. రామ్ మోహన్ గౌడ్ నీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో జిల్లా పేరు ప్రతిష్టలు పెంచినందుకు గ్రామ ప్రజలు, క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## నీటి ప్రాముఖ్యత గురించి ప్రజలు తెలుసుకోవాలి...ఈఈ రంగారావు




**మరికల్ సూర్య న్యూస్:** నీటి ప్రాముఖ్యత గురించి ప్రజలు అవగాహన తెలుసుకోవాలని నారాయణపేట జిల్లా మిషన్ భగీరథ ఈఈ రంగారావు అన్నారు. ఆదివారం మరికల్ మండలం అప్పంపల్లి గ్రామంలో జల్ జీవన్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ 'జల్ మహోత్సవ్' కార్యక్రమంలో భాగంగా నీటి ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినది అని తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటి వృధాను అరికట్టాలని ప్రజలకు సూచించారు. అలాగే ఆర్ఓ నీరు, బోర్‌వెల్ నీరు మరియు మిషన్ భగీరథ నీటి మధ్య ఉన్న తేడాలను ల్యాబ్ పరీక్షలు మరియు బల్బ్ టెస్ట్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా డీపీవో సుధాకర్ రెడ్డి. గ్రిడ్ డీఈఈ డి. శ్రీనివాస్. ఎంపీవో పావని. ఏఈ ఆంజనేయులు. సర్పంచ్ ఎన్. కళ్యాణి. గ్రామ కార్యదర్శి జ్యోతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చింతకుంట గ్రామంలో ముదిరాజ్ భవనానికి భూమి పూజ మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ ముదిరాజ్ కమ్యూనిటీ భవనం పూర్తయితే సమావేశాలకు సామాజిక కార్యక్రమాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికల్ మత్స్య శాఖ అధ్యక్షులు కానుగంటి నారాయణ, మత్స్య సంఘం నాయకులు పోలేమోని రమేష్. ముదిరాజ్ కుల పెద్దలు. అఖిల పక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 3వ రోజు కొనసాగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక





**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పంచాయతీ శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ రోజు ఆదివారం షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామ పంచాయతీలలో వివిధ కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామపంచాయతీల్లో వివిధ పారిశుద్ధ్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మార్కెట్లు, హాస్టళ్లు, బస్ స్టాండ్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలను శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా గ్రామాలలో ప్రతి ఇంటి వద్ద తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధంగా 100 శాతం వ్యర్థాల ను సెగ్రీ గేషన్ అమలు చేయడానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులకు చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి ఇవ్వాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన కంపోస్ట్ షెడ్ల నిర్వహణ పనులు కూడా చేపట్టడంతో పాటు, గ్రామపంచాయతీలను డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ల (ఐ=జజం) తో మ్యాపింగ్ చేసే కార్యక్రమం నిర్వహించారు. దీని ద్వారా గ్రామాల్లో సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో మొత్తం 423 గ్రామపంచాయతీలు ఉండగా, వాటిలో 420 సెగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటు చేయబడ్డాయి. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యకలాపాల కోసం 422 ట్రాక్టర్లు వినియోగంలో ఉన్నాయి. జిల్లాలో మొత్తం 1,44,866 గృహాలు ఉండగా, అందులో 97,353 గృహాలు ఇప్పటికే చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి అందిస్తున్నాయి. అదనంగా 34,300 గృహాలను తడి, పొడి చెత్త ను వేరు చేయడానికి ప్రోత్సహించారు. అలాగే జిల్లాలో 238 స్క్రాప్ డీలర్లను గుర్తించడం జరిగింది. ఈ 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించడం, వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా అధికారులు చర్యలు కొనసాగిస్తున్నట్లు ఇంచార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి తెలిపారు.

# గ్రామంలో తడి,పొడి,చెత్త ను వేరు చేసి తొలగిద్దాం

### - ఎంపీడీవో, లక్ష్మీనరసింహ



**చిన్నచింతకుంట, సూర్య న్యూస్ :** గ్రామంలో తడి పొడి చెత్తను తొలగించేందుకు కృషి చేద్దామని ఎంపీడీవో లక్ష్మీ నరసింహ అన్నారు. ఆదివారం, ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఫర్దిపూర్ గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం జరిగింది. చెత్తను గ్రామంలోని సెగ్రి గేషన్ షెడ్డులో వేయించి పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తతో కంపోస్టు తయారు చేసే ప్రక్రియను చేపట్టడం జరిగింది. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు యువకులు మహిళలు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, తెలుగు శివకుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కురుమన్న, అంగన్వాడి టీచర్, జయమ్మ, ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫరీద్‌పూర్ గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్ గారు, ఎంపిడిఓ లక్ష్మీనర్సింలు గారు, పంచాయతీ కార్యదర్శి కురుమన్న గారు, అంగన్‌వాడీ టీచర్ జయమ్మ, ఆశా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన హ్యాపీ సండే



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6 నుండి 9 గంటల వరకు "హ్యాపీ సండే" కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ స్టేడియం కమాన్ – కొత్త బస్టాండ్ ప్రధాన రోడ్డు కూడలి వద్ద మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రుణమాఫీ, 10 లక్షల ఆరోగ్య బీమా, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఋణాలు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాకారులు ఆట పాటలతో ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత సాంస్కృతిక డాన్స్ కార్యక్రమాలు, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా ఇన్స్ట్రక్టర్ల చేత యోగాసనాల కార్యక్రమం నిర్వహించి యోగా చేయడం వల్ల వచ్చే ఆరోగ్య ఫలితాలను ప్రజలకు వివరించారు. అలాగే లాఫింగ్ థెరపీ నిర్వహించి నవ్వడం వల్ల మనిషికి రోజువారి పని వత్తిడి నుండి మానసిక ఉల్లాసం కలిగి ఆరోగ్యంగా ఉంటారని నిర్వాహకులు వివరించారు. సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు కూడా ఉత్సాహంగా ఆటలు ఆడి పాటలు పాడి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సంఘాల సభ్యుల ద్వారా స్టాళ్లను ఏర్పాటు చేసి వారు తయారుచేసిన పౌష్టిక ఆహార పదార్థాలను, ఇతర వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మేయర్ జి. మమత, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్, సీనియర్ సిటిజన్ ఫోరం సంఘం సభ్యులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి- డా నూర్జహాన్



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** ఆదివారము పాలమూరు విశ్వవిద్యాలయం యూనివర్సిటీ పీజీ కాలేజీలో స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు . డా నూర్జహాన్ మాట్లాడుతూ,మహిళా దినోత్సవం అంటే కేవలం ఒక వేడుక మాత్రమే కాదు మహిళల్లో దాగి ఉన్న శక్తి సామర్థ్యాల జ్ఞాపకం అన్నారు.మహిళా పురోగతికి, భవిష్యత్తు ప్రణాళికను నిర్మించుకునే చర్చా వేదిక. లింగ సమానత్వంతో పాటు సమసమాజ స్థాపనకు పునాది వేసుకునే రోజు అని పాలమూరు విశ్వవిద్యాలయ సీనియర్ అధ్యాపకులు మరియు విశ్వవిద్యాలయ ఉమెన్ సెల్ సంచాలకులు డాక్టర్ నూర్జహాన్ పేర్కొన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం స్టడీ సర్కిల్ లో డాక్టర్ భూమయ్య అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సమానత్వ సదస్సు నిర్వహించారు. డా నూర్జహాన్ మాట్లాడుతూ ,పూలే దంపతులు, ఫాతిమా షేకులు స్త్రీ విద్య కోసం అనేక పాఠశాలలు నెలకొల్పి విద్యా దానం చేసి మహిళా సాధికారతకు బాటలు వేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరో అడుగు ముందుకేసి రాజ్యాంగంలో మహిళలకు రక్షణ సమానత్వం కల్పించారాని వారి అడుగుజాడల్లో యూనివర్సిటీ విద్యార్థులు ముందుకు సాగి లింగ వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఆత్మవిశ్వాసం మనోనిర్భరంతో పనిచేస్తే మహిళలు రాణించలేని రంగము లేదని అన్నారు .స్త్రీపురుషుల సమిష్టి భాగస్వామ్యంతో సంస్థాగత సమస్యలను అధిగమించవచ్చని మహిళలు నాయకులుగా, ఆవిష్కర్తలుగా, శాస్త్రవేత్తలుగా ఉన్నత అధికారులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించి మహిళా దినోత్సవానికి సార్థకత చేకూర్చాలని పిలుపునిచ్చారు. 2026వ సంవత్సరములో మహిళా దినోత్సవం గివ్ టు గైన్ అనే అంశంతో రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ అధ్యాపకులు శ్యాంసుందర్ మల్లేష్ ,స్టడీ సర్కిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ

## మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేర్ సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక పదో వార్డులోని తెలుగు ఎల్లమ్మకు మంజూరైన 'ఇందిరమ్మ ఇంటి' నిర్మాణానికి చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై, వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసార్ ధర్మ తేజ కౌన్సిలర్ మన్యం, కాలనీవాసులు కురుమూర్తి, రఘు, రవి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ క్వింటా రూ.9,100.

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఆదివారం 7,890బస్తాల వేరుశనగ రావడం జరిగింది.క్వింటాకు గరిష్టంగా రూ.9,100ధరలబించగా,క్వింటాకు కనిష్టంగా రూ.4,010ధర పలికింది.అదేవిధంగా చింతపండు క్వింటాకు గరిష్టంగా రూ.10,690ధర లభించగా,కనిష్టంగా రూ.4,090ధర పలికింది.చింత గింజలు క్వింటాకు రూ.2,791ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## నగర మేయర్ ను సన్మానించిన బీసీ సమాజ్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ మేయర్ జి.మమత ను బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు ఆధ్వర్యంలో సన్మానించారు. సూర్యా రావు మాట్లాడుతూ ,జిల్లాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి మమత మహబూబ్ నగర్ తొలి మేయర్ గా చరిత్రలో నిలిచిపోయిందన్నారు. భవిష్యత్తులో మహబూబ్ నగర్ లో ఉన్నతమైన స్థానంలో నిలవాలని, క్షేత్రస్థాయిలోని సమస్యలను స్వయంగా పర్యవేక్షిస్తూ ముందుకు పోవడాన్ని హర్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శివార్చక విజయకుమార్, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని రుద్రారం గ్రామంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రాంగణంలో మహిళా వార్డు సభ్యులను,అంగన్వాడి,ఆశా కార్యకర్తలను,పారిశుద్ధ్య మహిళా కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జయపాల్ రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు: రూరల్ ఎస్సై రాముడు



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అప్పక్పల్లి చౌరస్తాలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ఆనంద్, రాజు లు ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## మహిళలు అన్నిరంగంలో ఎదగాలి : మాజీ సర్పంచ్ కె అరుణ శ్రీ



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ధన్వాడ మాజీ సర్పంచ్ కే అరుణ శ్రీ అధ్యక్షతన ధన్వాడ పట్టణ గ్రామ సర్పంచ్ పి జ్యోతి రామచంద్రయ్య మరియు వార్డు సభ్యులు ఎర్రగుంట్ల వనిత చంద్రకళ మన్నెమ్మ జే అరుణ భారతి సిద్ధి భారతి మరియు పట్టణ ప్రైవేట్ స్కూల్లో ప్రధాన ఆచార్యులుగా వ్యవహరిస్తున్న విజయలక్ష్మి అన్నపూర్ణ బిందు, మున్నూరులో వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనురాధ అన్నపూర్ణ సరళ జ్యోతి రజని వెంకటమ్మ లక్ష్మి మంగమ్మ శోభ నీరటి మాధవి రేణుక సుష్మ సుచరిత గాయత్రి మునగవారు పాల్గొని సమాజం ఈరోజు ప్రపంచ స్థాయిలో మహిళల యొక్క ప్రాధాన్యత గురించి ప్రసంగించారు.

# మిషన్ భగీరథ జల మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.




**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండలం గోదల్ గ్రామంలో మిషన్ భగీరథ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జల మహోత్సవ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.మిషన్ భగీరథ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ప్రజలతో కలిసి గ్రామంలో జల మహోత్సవం అవగాహన కార్యక్రమాలపై ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించడంలో మిషన్ భగీరథ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. నీటి సంరక్షణతో పాటు వనరుల పరిరక్షణపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇందిరమ్మ , మిషన్ భగీరథ అధికారులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయిజలో వాలీబాల్ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్



**ఐజ సూర్య న్యూస్ :** యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవరుచుకోవాలని అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలోని 12వ వార్డు కౌన్సిలర్ పాగుంట సువర్ణ ఆధ్వర్యంలో, బీరప్ప దేవస్థాన ప్రాంగణంలో స్థానిక యువత ఏర్పాటు చేసిన నూతన వాలీబాల్ క్రీడా ప్రాంగణాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డితో కలిసి చైర్మన్ ఈ క్రీడా ప్రాంగణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, యువతను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వాలీబాల్ వంటి క్రీడలు శరీర బలాన్ని పెంచడమే కాకుండా, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని మరియు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని, యువత క్రీడారంగంలో రాణించి తమ తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, 12వ వార్డు ప్రజలు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్టు పంపిణీ

## - సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు.మండలం బునియాదిపురం గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా రాసి మంచి ఫలితాలు సాధించేందుకు ప్రోత్సాహంగా ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్ మరియు అవసరమైన పరీక్షా సామగ్రినీ విద్యార్థులకు సర్పంచ్ వజగౌని విజయ్ గౌడు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం మన గ్రామ విద్యార్థులు చదువులో రాణించి, మంచి ఫలితాలు సాధించి వారి జీవితానికి బలమైన పునాదిని ఏర్పరచుకోవడం. మన గ్రామం నుండి ఎక్కువమంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది విద్యార్థులకు. విద్య నిధి. ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు పుస్తకాలు స్కాలర్షిప్లు పరీక్ష సామాగ్రి అవసరమైన విద్యా సాయం అందించనున్నట్లు ఆయన తెలిపారు. మన గ్రామం నుంచి డాక్టర్లు ఇంజనీర్ అధికారులు గొప్ప గొప్ప విద్యావంతులుగా ఎదగాలని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనం రాములు వార్డ్ మెంబర్లు అలీమా మాబు రమేష్ సత్యం రాజు సహదేవుడు పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ఎం నాగశేషులు దయానంద సార్ దుర్గాప్రసాద్ సార్ విద్యాభిమానులు కోరే రఘు ఎల్ల స్వామి రామన్ గౌడు కరుణాకర్ కృష్ణయ్య గౌడ్ ఆంజనేయులు వనం నరేష్ గ్రామస్తులు సెటమోని కురుమన్న గుడిసె కురుమన్న సుంకులన్న చిన్న రాముడు రమేష్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## మాదిరి ప్రవేశ పరీక్ష విజయవంతం



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గురుకుల మాదిరి ప్రవేశ పరీక్ష విజయవంతమైనట్లు లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు అక్తర్ బేగ్,అన్వర్ బేగ్ తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో ఉర్దూ మీడియంలో నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలో 50 మంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ పరీక్ష హాజరైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు స్వేచ్ఛా పరిపాలన కల్పించాలి. -రఘువీర్ యాదవ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మహిళలందరికీ, ముఖ్యంగా మహిళా ప్రజా ప్రతినిధులకు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచులు, కౌన్సిలర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఎన్నికైన మహిళలు తమ బాధ్యతలను స్వేచ్ఛగా నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు పూర్తి సహకారం అందించినప్పుడే మహిళా దినోత్సవానికి నిజమైన అర్థం ఉంటుందని అన్నారు. మహిళలు స్వతంత్రంగా పరిపాలన నిర్వహిస్తే అభివృద్ధి మరింత మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాలమూరు ఎంపీ డి.కె. అరుణమ్మ, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, నారాయణపేట పురపాలక సంఘం ఛైర్పర్సన్ కె. శ్వేతా యాదవ్, వైస్ ఛైర్పర్సన్ జి. మంజులారెడ్డి, కౌన్సిలర్లు కర్రె కల్పనా, కర్రె గౌతమి, బండి రాజేశ్వరి, కాకర్ల నారాయణమ్మతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ వాణి హైస్కూల్‌లో మహిళా దినోత్సవం



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హై స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల అడ్వైజర్ టీజే విశ్వేశ్వర్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ మరియు లత మేడం మరియు విపి అభిలాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి ఆత్మీయంగా సన్మానించుకొని,కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు శాంత,రాదామని, సంధ్య,, చైతన్య,రుచి తదితరులు మరియు ఉపాధ్యాయులు తెలుగు తిరుమలేష్ , నసీమ్ బేగ్, సతీష్,సుభాశీష్,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల అడ్వైజర్ టీ.జే విశ్వేశ్వర్ మరియు ప్రిన్సిపల్ , ఉపాధ్యాయినీలు మాట్లాడుతూ... ప్రస్తు తం మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తున్నారన్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళల్లో కాలానుగుణంగా చైతన్యం వస్తోందన్నారు. ఐక్యరాజ్యసమితి సంవత్సరానికి గాను "హక్కులు. న్యాయం. చర్య. అందరు మహిళలు మరియు బాలికల కోసం" అనే థీమ్‌ను ప్రకటించింది అని తెలియచేస్తూ,స్త్రీ లేకుంటే జననం లేదు,స్త్రీ లేకుంటే సమాజం లేదు,స్త్రీ లేకుంటే భవిష్యత్తు లేదు,మనిషి మనుగడ లేదు .

శ్లోకం: యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః ।
యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రాఫలాః క్రియాః ॥

అర్థం: ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువుంటారు.స్త్రీలు గౌరవించబడని చోట, చేసే అన్ని పనులు నిష్ఫలమవుతాయి. అని తెలియచేస్తూ ,"కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత" అని స్త్రీల యొక్క ఔన్నత్యాన్ని కొనియాడడం జరిగింది.

## మహిళలు అని రంగాలలో ముందు ఉండాలి ..
## ఎంపీడీవో ధనుంజయ గౌడ్



**కోయిలకొండ సూర్య :** సమాజంలో ఉన్న మహిళలు అన్ని రంగాలలో ఉపాధి పొందినప్పుడే గుర్తింపు ఉంటుందని ఎంపీడీవో ధనంజయ గౌడ్ తెలిపారు. ఆదివారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాంపూర్ గ్రామ పంచాయతీని సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి పటేల్ తో కలిసి ఎంపీడీవో సందర్శించి, ఇంటింటికి తిరిగి డ్రై మరియు వెట్ వేస్ట్ వేరు చేయుట గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో సేవలందిస్తున్న మహిళా గ్రామ స్థాయి వర్కర్స్‌ను శాలువలతో ఎంపీడీవో ,సర్పంచ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.ఓ శేఖర్ వార్డ్ మెంబర్స్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. 2004-05లో మండలంలోని కొల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన రాజేష్ పదవ తరగతి చదివాడు.ఇటీవల రాజేష్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న పూర్వ స్నేహితులు ఆదివారం గ్రామానికి వెళ్లి రాజేష్ ని పరామర్శించారు.రూ. 60వేలు ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో పలువురు స్నేహితులు ఉన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో పురోగతి, సాధించాలి
## బాలకిస్ట పురం సర్పంచ్ సత్యన్న



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని ఆత్మకూరు మండలం బాలా కిష్టాపురం సర్పంచ్ సత్యన్న అన్నారు. స్వయం సమృద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుంది... మహిళల స్వయం సాధికారత దిశగా సమాజం పునరంకితం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాలకిష్టాపూర్ గ్రామ సర్పంచ్ సత్యన్న, ఉప సర్పంచ్ సురేందర్, గ్రామ సెక్రెటరీ హరి రామ్, మండలం మహిళల అధ్యక్షులు ప్రశాంతి, గ్రామ బుక్ కీఫర్ పల్లవి మరియు వార్డ్ మెంబర్స్ అందరూ కలిసి గ్రామ వృద్ధ మహిళలకు శాలువాలతో సన్మానం కార్యక్రమం చేయడం జరిగింది.అంతర్జాతీయ మహిళల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

**- టైగర్ రిజర్వ్ మహిళా అరణ్య సిబ్బందికి వందనాలు!**





**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలో గల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ అరణ్య సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అటవీశాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. నల్లమల అరణ్యాల నడుమ, పులి గర్జనలు మారుమోగే ఈ ప్రకృతి గర్భంలో ఒక గొప్ప శక్తి నిశ్శబ్దంగా పనిచేస్తోందని అదే అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ మహిళా అటవీ సిబ్బందని ఇంటి వద్ద వారు తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు, కుటుంబాన్ని ప్రేమతో చూసుకునే వారు. అదే సమయంలో అడవిలో వారు వన్యప్రాణుల రక్షకులు, అరణ్య సంరక్షకులు, ప్రకృతి కాపాడే యోధులు. వాచర్లు, ట్రాకర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, రేంజ్ ఆఫీసర్లు నుండి అరణ్యశాఖ అత్యున్నత స్థాయి అయిన పీసీసీఫ్ (హాఫ్) వరకు, మహిళలు తమ ప్రతిభతో అరణ్య సంరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం సూర్యోదయం కాకముందే వారు అడవిలోకి అడుగుపెడతారని. నిత్య పాద పర్యటనలు (ఫుడ్ పాత్రోలింగ్), పులుల మానిటరింగ్, వన్యప్రాణుల రక్షణ, అరణ్య సంరక్షణ కార్యక్రమాలు, యాంటీ పోచింగ్ చర్యలు, ప్లాస్టిక్ ఫ్రిస్కింగ్, విలేజ్ రిలాక్సేషన్, కోర్టు డ్యూటీస్,హైవే పట్రోలింగ్, అగ్ని ప్రమాదాల సమయంలో అరణ్య రక్షణ విధులు వంటి ఎన్నో బాధ్యతలను ధైర్యంగా నిర్వహిస్తున్నారు. ముళ్ల దారులు, రాళ్ల కొండలు, దట్టమైన అడవులు ఎంతటి కష్టాలు వచ్చినా వారు వెనక్కి తగ్గరు. అడవి మార్గాల్లో పడే వారి అడుగులు కేవలం పర్యటన గుర్తులు కాదు అవి ధైర్యానికి, అంకితభావానికి ప్రతీకలు.వన్యప్రాణులకు ప్రమాదం వచ్చినప్పుడు వారు ముందుండి నిలబడతారని. అరణ్యాన్నికాపాడాల్సినప్పుడు వారు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో మహిళలు కేవలం సిబ్బంది మాత్రమే కాదు. వారు "అమ్రాబాద్ మా" ఈ అరణ్యాన్ని తల్లిలా కాపాడే శక్తి.వారి ధైర్యం మాకు ప్రేరణ. వారి సేవ అరణ్య సంరక్షణకు బలమైన పునాది.వారి అంకితభావం ప్రకృతికి ఒక గొప్ప వరం. అని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో అహర్నిశలు అరణ్యాన్ని, వన్యప్రాణులను కాపాడుతున్న మహిళా అరణ్య సిబ్బందికి హృదయపూర్వక వందనాలు తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సీబీమ్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని రక్షిత మహిళా సొసైటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ పాల్గొని మహిళలతో కలిసి కేక్ కటింగ్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదనీ. మహిళలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పలు పథకాలుఅమలుచేస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా కొత్త పాలసీకి ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు ఉండాలనే ఉద్దేశంతో వారి ఆర్థిక ఎదుగులదకు దోహదపడే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మన బాధ్యత తీరిపోలేదు. మహిళల ప్రాధాన్యతను గుర్తించి, బాధ్యతలను అప్పగించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. సాంకేతికత పెరిగిన తర్వాత సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరిగాయి. ఈ సందర్భంలో చట్టాల బలోపేతం, రక్షణ చర్యలతో పాటు మనల్ని మనం మనుషులుగా సంస్కరించుకుని బాధ్యతతో మెలగాల్సిన అవసరం ఉంది. మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలి. ప్రతి మహిళను మన ఇంటి ఆడబిడ్డగా భావించి, గౌరవించాలి. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నాం. రేషన్ కార్డుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు మహిళల పేరుతో అందిస్తున్నాం. సోలార్ విద్యుత్ నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహిస్తున్నమనీ తెలిపారు.

## 92 ఏళ్ల వృద్ధ మహిళకు ఘన సన్మానం



**సూర్య న్యూస్ /ఆత్మకూరు:** మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలిటీ ఐదవ వార్డుకు చెందిన శ్రీమతి దండు చిన్నమ్మ, భర్త దండు కుర్మన్న దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. దాదాపు 92 సంవత్సరాల వయస్సు గల ఈ వృద్ధ మహిళను ఐదో వార్డు కౌన్సిలర్ దండు శ్రీనివాసులు మరియు మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో దంపతులకు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి వారి పట్ల గౌరవాన్ని తెలియజేశారు. గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మరియు మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ ..శ్రీమతి దండు చిన్నమ్మ ను మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇన్ని సంవత్సరాల వయస్సులో కూడా ఆరోగ్యంగా ఉండటం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అలాగే చిన్నమ్మ తమ కాలంలో ఎదుర్కొన్న కష్టాలు, కృషి, సరళమైన జీవన విధానం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. కష్టపడి పని చేయడం, సహజమైన ఆహారం తీసుకోవడం వలననే తాము ఇంత వయస్సులో కూడా ఆరోగ్యంగా ఉన్నామని చెప్పారు. వారి జీవితం నేటి యువతకు కూడా స్ఫూర్తి దాయకమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు చిన్నమ్మ దీవెనలు తీసుకొని వారి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కోసం శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు సమాజ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, మహిళల గౌరవాన్ని కాపాడుతూ వారికి మరింత ప్రోత్సాహం ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



**ఆత్మకూరు /సూర్య న్యూస్ :** మక్తల్ నియోజకవర్గంఅమరచింత మండలంలోని చింతరెడ్డిపల్లె, మిట్టనందిమల్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభోత్సవం కార్యక్రమం మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశానుసారం టిపి సిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ గారు నూతన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి గారు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్యామ్ గారు,మండల కాంగ్రెస్ నాయకులు రమేష్ ముదిరాజ్ గారు,జింక రవి గారు,సర్వారెడ్డి గారు, చుక్క ఆశిరెడ్డి గారు,సర్పంచ్ లు రామేశ్వరమ్మ వెంకట్ రెడ్డి గారు,వడ్డే శ్రీను గారు, నాగిరెడ్డి గారు,లాల్కోట వెంకట్ రెడ్డి గారు, చుక్క వెంకట్ రెడ్డి గారు,చెన్నారెడ్డి గారు,మేకల వెంకట్ రెడ్డి గారు,ప్రవీణ్ గారు, వెంకటయ్య గౌడ్ గారు, వెంకట్ రెడ్డి గారు,రంగారెడ్డి గారు, లక్ష్మారెడ్డి గారు,శేఖర్ గారు, చింతరెడ్డిపల్లె, మిట్టనందిమల్ల, ఈర్లద్దిన్నె, నందిమల్ల రోడ్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు చేపట్టాలి. - ఆత్మకూరు పరిసరాల ప్రజలు





**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు నుండి వనపర్తికి మదనాపురం మీదుగా రాకపోకలు నిలుపుదల ఉన్నందున రామన్ పాడు ప్రాజెక్టుపై వెళ్లే రోడ్డును మరమ్మతులు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుచున్నారు. మదనాపురం రైల్వే గేట్ దగ్గర రైల్వే శాఖ వారు మరమ్మతుల నిమిత్తం 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాకపోకలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఆత్మకూరు వనపర్తి జిల్లా కేంద్రానికి నిరంతరం ప్రయాణించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలిగినట్లు వారు తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలు ప్రజలకు కల్పించాలని అందుకుగాను రామనుపాడు మీద వెళ్లే రోడ్డును మరమ్మతులు నిర్వహించాలని వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు. రోడ్డు గుంతల మయం కావడం రోడ్డు పక్కల పిచ్చి మొక్కలు రోడ్డుకు అడ్డం రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రయాణంలో వాహనాల నుండి ప్రమాదాలు జరుగుతున్నాయని కావున అధికారులు చొరవ తీసుకొని రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు.

## గర్భాశయ క్యాన్సర్ రాకుండా హెచ్పీవీ వ్యాక్సిన్

### బాలికలు హెచ్ పి వి టీకాను తప్పక వినియోగించుకోవాలి

### శ్రీరంగాపురం ఉప సర్పంచ్ రేణయ్య



**లింగాల, సూర్య న్యూస్ :** గర్భాశయ క్యాన్సర్ రాకుండా పనిచేసే హెచ్పీవీ వ్యాక్సిన్ ను బాలికలు తప్పకుండా వినియోగించుకోవాలని శ్రీరంగాపురం ఉపసర్పంచ్ రేణయ్య అన్నారు. ఆదివారం లింగాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బాలికకు ఈ టీకా వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో పెరుగుతున్న సర్వేకల్ క్యాన్సర్ బాలికల దశలోని అడ్డుకట్ట వేసేందుకు 14 ఏళ్ళు నిండిన వారందరికీ ఇస్తున్న వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ఈ వ్యాధికి ప్రధాన కారణమైన హ్యూమన్ పాపిలోమా వైరస్ అరికట్టడానికి చేపట్టినహెచ్ పి వి టీకా కార్యక్రమం వైద్య ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మకమైన ఘట్టమని ఆడబిడ్డల ఆరోగ్యం కాపాడడానికి ఒక ముందడుగు అని అన్నారు. బాలికల ఆరోగ్యాన్ని కాపాడడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తును సురక్షితం చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ ప్రశాంత్, సూపర్వైజర్ శాంత, ఫార్మసిస్ట్ రఘు, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంపోస్టు ఎరువు తయారి పై అవగాహన



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ నందు తడి పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు ఎరువు తయారీ మున్సిపల్ సిబ్బందికి అవగాహన కల్పించినట్లు మునిసిపల్ మేనేజర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, వార్డు అధికారులు, ఆర్పీలు ,మున్సిపల్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## హెచ్పీవీ వ్యాక్సినేషన్తో గర్భాశయ క్యాన్సర్ నివారణ

### సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య

**- కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో 14 ఏళ్ల బాలికలకు హెచ్పివి టీకా ప్రారంభం**



**లింగాల, సూర్య న్యూస్ :** హెచ్ పి వి వ్యాక్సినేషన్ తో మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య తెలిపారు. ఆదివారం లింగాలలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఏర్పాటు చేసిన హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచు ఈశ్వరమ్మ వెంకటయ్య మొదటగా మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం వ్యాక్సిన్ వచ్చిందని అన్నారు. కౌమార బాలికలకు హెచ్ పీ వి టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని, ఒకే మోతాదు లో ఇవ్వనున్న హెచ్ పి వి టీకా గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ టీకా సురక్షితమైనదని ఎటువంటి ఆందోళన గురికావలసిన అవసరం లేదని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ బాలికలకు తల్లిదండ్రుల ఆమోదంతో ప్రభుత్వ ఆసుపత్రులల్లో ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. ఈ టీకా 14 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్న బాలికలకు ఇవ్వబడుతుందని అన్నారు. అర్హత గల బాలికలకు ఒక్క డోస్ టీకా అందజేస్తామన్నారు. టీకా తీసుకోవడానికి వచ్చే బాలికలు తండ్రి లేదా సంరక్షకుడితో రావాలని,అలాగే వయస్సు నిర్ధారణ కోసం ఆధార్ కార్డు లేదా ఇతర చెల్లుబాటు అయ్యే పత్రం తీసుకురావాలని సూచించారు. టీకా వివరాలు ఆన్లైన్ వ్యవస్థలో నమోదు చేయబడుతున్న కారణంగా ఓటిపి కోసం మొబైల్ ఫోన్ తీసుకురావాలని తెలిపారు. బాలికలు ఖాళీ కడుపుతో రాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, ప్రభుత్వ వైద్య అధికారి ప్రశాంత్, సూపర్వైజర్ శాంత, ఫార్మసిస్ట్ రఘు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**కోడేరు, సూర్యన్యూస్ :** కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు ఆధ్వర్యంలో కళాశాల లెక్చరర్స్, మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు శ్రీమతి పద్మావతమ్మ, మరియు కళాశాల ఆఫీస్ సబార్డినేట్ శైలజ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ పురుషాధిక్య సమాజంలో ప్రతిభ, కృషి, పట్టుదలతో పని చేస్తున్న మహిళలకు చేయూతనిచ్చి ప్రోత్సహించాలని, ఆడది అబల కాదు సబల అని నిరూపించేలా ప్రతి ఒక్కరూ వెన్ను తట్టి మహిళలను ప్రోత్సహించినప్పుడే సమ సమాజం ఏర్పడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నర్సింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రవీణ్ కుమార్, వెంకన్న, బొజ్జ్యా నాయక్, నాగుల్ మీరా, మూడవత్ రవి నాయక్, అజ్జపాగ రాముడు, జూనియర్ అసిస్టెంట్ భోగ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతోనే సమాజ అభివృద్ధి

### అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ



**లింగాల, సూర్య న్యూస్ :** మహిళలతోనే సమాజ అభివృద్ధి అని అప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ విజయ కృష్ణ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అప్పాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వార్డు సభ్యురాళ్లను, గ్రామపంచాయతీ మహిళా కార్మికులను, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, వివిధ రంగాలలో రాణించిన పలువురు గ్రామ మహిళలను సర్పంచ్ శాలువాతో సన్మానించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సృష్టిలో మహిళ లేనిదే మనుగడ లేదని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి మహిళ ఆర్థికంగా స్థిరపడితేనే ఆ కుటుంబం అభివృద్ధి సాధిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. మహిళలే సమాజ అభివృద్ధిలో కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ ధరల పెంపునకు ఖాళీ సిలిండర్లతో రాస్తారోకో

**- పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి**

**- సామాన్యుడికి భారం కార్పొరేట్లకు రాయితీలు**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు**



**అచ్చపేట,సూర్య టౌన్ న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ గృహ వినియోగ వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ. 60లు, కమర్షియల్ సిలిండర్ ధరను రూ. 115లు పెంచడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం తీవ్రంగా ఖండిస్తోంది. ఆదివారం బల్మూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో రోడ్డుపైన రాస్తారోకో నిర్వహించారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు పాల్గొని మాట్లాడారు..ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుంటే, ఇప్పుడు గ్యాస్ ధర పెంచడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అదనపు భారమవుతున్నది. దేశ సంపదను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తూ, పేదప్రజలపై అదనపు భారాలు విధించే కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలు ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. తక్షణమే పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిత్యావసర వస్తువుల ధరల అదుపుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ధరలు తగ్గించకపోతే రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్, మండల కార్యదర్శి శంకర్ నాయక్, మండల నాయకులు ఎండి లాల్ మమ్మద్, బాబర్, శ్రావణ్ కుమార్, ఆంజనేయులు, కృష్ణయ్య,శేఖర్, బాలరాజు, మశన్న, రాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకూ 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'

### - 16వ వార్డులో సమస్యల గుర్తింపు

### - పాల్గొన్న కౌన్సిలర్ మద్దిలేటి, కమిషనర్ సైదులు



**ఐజ సూర్య న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఐజ మున్సిపాలిటీలోని 16వ వార్డులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 16వ వార్డు కౌన్సిలర్ ఎస్. మద్దిలేటి, మున్సిపల్ కమిషనర్ సైదులు కలిసి వార్డులో గడపగడపకూ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రూపొందించారు. స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగిన ఈ పాదయాత్రలో మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ప్రజల విన్నపాలను స్వీకరిస్తూ, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు పుల్లన్న, రాజు, ఈదన్న మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా... మండల పంచాయతీ అధికారి ఖాజమైనుద్దీన్.



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అధికారులు మహిళా దినోత్సవ వేడుకలను స్వయం సహాయక సంఘాలు మహిళలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉండవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళలకు తడి పొడి చెత్త పైన ఉండవెల్లి మండల పంచాయతీ అధికారి ఖాజమైనుద్దీన్ అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలోనూ మహిళ ఇంటి బాధ్యతే గాక సమాజం బాధ్యత కూడా తీసుకొని నేడు అన్ని రంగాల్లోనూ దూసుకెళ్తున్నట్లు మండల పంచాయతీ అధికారి ఖాజమైనుద్దీన్ తెలిపారు. మహిళలందరికీ మహిళ దినోత్సవ సందర్భంగా ఆటలు పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఉండవెల్లి సర్పంచ్ చిన్న నాగరాజు ఆధ్వర్యంలో కొనసాగించారు. రాజకీయ సామాజిక ఆర్థిక సమానత్వం కోసం మహిళలు పోటీపడుతున్నట్లు అన్ని రంగాల్లోనూ మహిళలు చైతన్యం కావాలని వారు ఆకాంక్షించారు. విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా కీలక పాత్ర పోషిస్తున్నట్టు అది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబి శాలెం చర్చిలో మహిళా దినోత్సవ వేడుకలు



**అచ్చంపేట, సూర్య టౌన్, న్యూస్:** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఎంబి శాలెం చర్చిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల సుధీర్ చర్చిలోని దాదాపు 30 మంది మహిళలకు శాలువాతో సత్కరించారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు శాంతకుమారి, రెబ్కమ్మ, సంధ్య, పిస్కిలమ్మ, దేవేంద్రమ్మ, ఆశీర్వాదమ్మ, విక్టోరియా, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఏ ఎల్ డి ప్రిన్సిపాల్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కలందర్ బాషా. షేక్. ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తూ కాలేజీయేట్ కమీషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నత విద్యా బోధనలో 15సంవత్సరాలనుండి వివిధ స్థాయుల్లో హిందీ బోధన,పరిశోధనలు చేస్తూ జాతీయ సెమినార్ లలో పత్రాలు సమర్పించారు, పుస్తకాలు ముద్రించారు. మధిర,మహబూబాబాద్, పెద్దపల్లి, గోదావరి ఖని డిగ్రీ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్,అసోసియేట్ ప్రొఫెసర్ గా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారు, ప్రస్తుతం ఎం ఏ ఎల్ డి కళాశాలలో ప్రిన్సిపాల్ గా తన బాధ్యత లను నెరవేరుస్తున్నారు. ప్రిన్సిపాల్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి లభించిన సందర్భంగా కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలి



పాలమూరు సూర్య న్యూస్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటా గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యుద్ధ వాతావరణం వస్తుందని తెలిసి కూడా కేంద్రము ప్రభుత్వం సరిపడా నిల్వలు చేపట్టకుండా వంటగ్యాస్ ధరలు పెంచడం సరైనది కాదని ఆదివారం ఉంచుకోకపోవడం సరికాదని సిఐటియు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, టిపిఎస్కే సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, నాయకులు కడియాల మోహన్, పద్మ వీ కురుమూర్తి మాట్లాడారు. నాయకులు చంద్రకాంత్, రాజకుమార్, ఖమర్ అలీ,ఖయ్యూం, హేమలత మహిళలు పాల్గొన్నారు.

## టీఎస్ పిడిసిఎల్ కార్యాలయం సెక్రటేరియట్ ముందు మహాధర్నా

**వగూరు సూర్య న్యూస్ :** విద్యుత్ శాఖలోని 10 ట్రేడ్ సంఘాలలోని ఆర్టిజియన్ కార్మికులు కలిసి టీవీ ఏఈ జెఏసిగా ఏర్పడి ఈ నెల 10వ తేదీన టీఎస్ పి డి సి సిఎల్ కార్యాలయం సెక్రటేరియట్ ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆదివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలో పనిచేస్తున్న 20 వేల మంది ఆర్టిజియన్ కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్ వర్తింపజేసి విద్యా అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నఆర్టిజియన్ కార్మికులను సపరేట్ గా స్టాండింగ్ ఆర్డర్స్ రూల్ పెట్టి ప్రమోషన్స్ ఇవ్వకుండా వెట్టి చాకిరి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. 2011లో రిక్రూట్ మెంట్ అయినటువంటి జేఎల్ఎం లకు ఏపీఎస్ఈబి వర్తింపజేసి ఎలాంటి జీవో లేకుండా ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇదే ప్రకారం ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. మహా ధర్నా కు ప్రభుత్వ స్పందించకుంటే సమ్మె నోటీసు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మహా ధర్నాకు కార్మికులందరూ తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు జి దయాకర్ పాండు నాయక్ శ్రీను నాయక్ రామకృష్ణ సూర్యప్రకాష్ రెడ్డి జంగయ్య జి శేఖర్ ఎం. ఎల్లయ్య జీ శరణం ఎస్ కృష్ణయ్య కే బాలరాజు ఎన్ లింగమయ్య శీను దేవయ్య రమేష్ బాలరాజు మైనోద్దీన్ దయాకర్ సాగర్ పాల్గొన్నారు.

# అమరవాయిలో విషాదం... ఈతకు వెళ్లిన బాలుడు మృతి







**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని అమరవాయి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈతకు వెళ్లిన ఓ బాలుడు ప్రమాదవశాత్తు బావిలో మునిగి గల్లంతయ్యాడు. గ్రామ సర్పంచ్ తూము కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి పెద్ద గోపాల్ రెడ్డి వివరాల ప్రకారం... అమరవాయి గ్రామంలో ఎస్సీ కాలానికి చెందిన వెంకటన్న శంకరమ్మ దంపతులకు ముగ్గురు సంతానం రెండవ కుమారుడు జయరాజ్ (13) జిల్లా కేంద్రంలోని చింతల పేట బాయ్స్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలోని ఒక బావిలో ఈత కొట్టడానికి వెళ్ళాడు. తన నడుముకు కట్టుకున్న డబ్బాలు ఈత కొడుతున్న క్రమంలో తొలగిపోవడంతో ప్రమాదవశాత్తు నీటి లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతానికి వెళ్లడంతో జయరాజు నీటిలో మునిగి గల్లంతయ్యాడు. తోటి స్నేహితులు కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకుని కాపాడే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ తూము కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి మల్దకల్ ఎస్సై కే శ్రీహరికి సమాచారం అందించారు. రంగంలోకి పోలీసులు, ఫైర్ సిబ్బంది సమాచారం అందుకున్న వెంటనే మల్దకల్ ఎస్సై శ్రీహరి తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. బావిలో నీరు నిండుగా ఉండడంతో బాలుడు ఆచూకీ కనుగొనడం కష్టంగా మారింది. దీంతో వెంటనే ఫైర్ సిబ్బందిని పిలిచి, ఫైర్ ఇంజన్ మోటార్ల సాయంతో బావిలోని నీటిని బయటికి పంపించారు. ఆ తర్వాత నీరు తగ్గాక గాలించగా బాలుడి మృతదేహం లభ్యమైంది. చాలాసేపు ఈతగాళ్ళు వెతికిన తర్వాత బాలుడు ఆచూకీ లభ్యమైంది. ఎస్సై శ్రీహరి సూచనలు మేరకు హెడ్ కానిస్టేబుల్ గోపాల్ నాయక్ గ్రామానికి చేరుకొని విద్యార్థి జయరాజు మృతి పట్ల శవ పంచనామా నిర్వహించి తల్లిదండ్రుల సహకారంతో మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

# టీ ఎం ఎస్ ఆర్ యు రాష్ట్ర ఆరో మహాసభలు విజయవంతం




**పాలమూరు సూర్య న్యూస్:** శివం ఫంక్షన్ హాల్ లో 6,7 తేదీల్లో నిర్వహించిన తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్ యూనియన్ ఆరవ రాష్ట్ర మహాసభలు విజయవంతంగా ముగిశాయని ఆ సంఘం నాయకులు తెలిపారు ఆదివారం జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ హాజరై ప్రసంగిస్తూ అంతర్జాతీయ పరిణామాలు జాతీయ పరిణామాలను వివరించారు. అమెరికాకు భారతదేశ లొంగిపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రపంచ యుద్ధాల్లో ప్రథమ, రెండవ యుద్ధాల్లో జరిగిన నష్టం కన్నా ,ప్రస్తుతం ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం వల్ల ప్రాణ ఆస్తి నష్టం తో పాటు 15 దేశాల్లో యుద్ధభయం వల్ల ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని, పాలస్తీనా గాజాపై ఇజ్రాయిల్ చేసిన యుద్ధంలో 70 వేల మంది ప్రజలు చనిపోయారని, ట్రంపు యుద్ధోన్మాదిగ సామ్రాజ్యవాద కాంక్షతో వర్ధమాన దేశాలపై సుంకలు విధించడం, పెత్తనాలు చెలాయించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. భారత దేశ ఆత్మ గౌరవాన్ని భంగం కలిగిస్తూ మోడీ ట్రంప్ యొక్క ద్వంద్వనీతిని తీవ్రంగా ఖండించారు. ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేషన్ జాతీయ ఉపధ్యక్షులు చంద్రకుమార్, జాతీయ కార్యదర్శి మనోహర్ మాట్లాడారు. అనంతరం యూనియన్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా సిహెచ్ శ్రీధర్, సిహెచ్ భాను కిరణ్, ఉపాధ్యక్షులుగా జీ. విద్యాసాగర్ ,సహాయ ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రీనివాస్, కోశాధికారిగా ఏ. నరసింహాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కే. దుర్గాప్రసాదరావు, లోకేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, సదానందాచారి, అప్రోచ్ ,సాగర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో 11 మందిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ పలు తీర్మానాలను ఆమోదించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్ ,మెడికల్ సేల్స్ రెప్రెజెంటేటివ్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున్ ,శోభన్ యాదవ్, ఉపాధ్యక్షులు రాఘవేందర్, కార్యదర్శులు రాఘవేందర్, సిఐటియు నాయకులు కిల్లే గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి ,కమరలి పాల్గొన్నారు.

# నూనె గింజల సాగుపై పాలెం లో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నల్లమల్ల మహిళా రైతులు.



**పదర. సూర్య న్యూస్ :** ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆర్ ఏ ఆర్ ఎస్ పాలెంలో నూనె గింజల సాగు పై ఆదివారం నాడు సహా పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి నల్లమల్ల మహిళా రైతులు పాల్గొన్నారు. యా సంగిలో ఆముదం పంట సాగు విస్తీర్ణం పెంచడంలో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం ఆముదం విభాగానికి సంబంధించిన శాస్త్రవేత్తలు షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలానికి చెందిన మహిళా రైతులకు నూనె గింజల సాగుపై శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ప్రాంతీయ పరిశోధన స్థానం పాలెంలో నిర్వహించారు. నూనె గింజల పంటల్లో ముఖ్యంగా వేరుశెనగ. ఆముదం పంటల లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. సక్రమంగా యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంటల దిగుబడి పెరిగి నికర ఆదాయం వస్తుందని రైతులకు సూచించారు. దీంతోపాటు పరిశోధన స్థానంలో కి తీసుకువెళ్లి వివిధ పరిశోధనలు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కే.సదయ్య. డాక్టర్ శ్రీరామ్. డాక్టర్ ఈశ్వర్ రెడ్డి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో హెచ్ పీవీ వ్యాక్సిన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** గర్భాశ క్యాన్సర్ నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న హెచ్పివి వ్యాక్సిన్ ను ఆడబిడ్డలందరూ వేయించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్లో వ్యాక్సిన్ కేంద్రంలో 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు ఉచితంగా టీకాలు వేస్తున్నారు కాబట్టి దీనిని విద్యార్థులను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ తారా సింగ్,డి సి హెచ్ ఎస్ రామకృష్ణ హాస్పిటల్ సూపర్డెంట్, డాక్టర్ ప్రదీప్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, ఓబీసీ సెల్ గిరి వర్ధన్ గౌడ్, డాక్టర్లు నర్సులు పారామెడికల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## కళ్యాణ ఆహ్వానం పత్రిక పంపిణీ మాజీ ఎంపీపీ వై. రాజారెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో మాజీ ఎంపీపీ వై. రాజారెడ్డి, గ్రామస్తులతో కలిసి ఆదివారం ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు సాయి కేతిరెడ్డి కళ్యాణ ఆహానిక పత్రికతో పాటు ఆడపడుచులకు చీర పసుపు కుంకుమతో ఆహ్వానించడం జరిగింది. వీరి వెంట గ్రామ నాయకులు సోమేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, బాలా గౌడ్, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు గౌరవ వేతనం చెల్లించాలి: ఐజ మండల ప్రజాప్రతినిధుల డిమాండ్



**ఐజ సూర్య న్యూస్ :** తమకు నెలకు రూ. 2,500/- (రెండు వేల ఐదు వందల రూపాయలు) గౌరవ వేతనం చెల్లించాలని కోరుతూ ఐజ మండలంలోని వివిధ గ్రామాల వార్డు మెంబర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం వారు ఎం.పి.డి.ఓ కి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రజల ద్వారా ఎన్నికైన తమకు ఎలాంటి వేతనం అందడం లేదని, అదే సమయంలో గ్రామ సర్పంచులకు మరియు ఎం.పి.టి.సి సభ్యులకు ప్రభుత్వం నెలకు రూ. 6,500/- గౌరవ వేతనం అందిస్తోందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న తమను కూడా గుర్తించి, కనీసం రూ. 2,500/- వేతనం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు



**మల్దకల్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని రైతు వేదిక, ఎంపీడీవో కార్యాలయం,మండల మహిళా సమైక్యలో మార్చి 4వ తేదీన ప్రారంభమైన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని 25 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 240 మంది వార్డు సభ్యులకు విధులు, బాధ్యతలు పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు. అనంతరం వార్డు సభ్యులకు శిక్షణ పత్రాలను కూడా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ జాకీర్ పాష, సూపరింటెండెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, టైపిస్ట్ రెహమాన్, ట్రైనింగ్ ఆఫీసర్లు ధనుంజయ రెడ్డి, మస్తాన్, వినయ్ కుమార్ రెడ్డి, రమేష్, రాఘవేంద్ర, శివన్న, నాగరాజ్ గౌడ్, హరికుమార్, మహేశ్వర్, గంగాధర్, పురుషోత్తం,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాల బాలికలందరూ హెచ్‌పీవీ టీకా తీసుకోవాలి

- మహిళా దినోత్సవం సందర్భంగా టీకాకరణ ప్రారంభం
- మార్చి 31 వరకు జిల్లా ఆసుపత్రుల్లో టీకాకరణ
- వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి సన్మానం
- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ,రూరల్ ,సూర్య న్యూస్:** మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ (HPV) టీకా అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన ప్రతి బాలిక తప్పనిసరిగా ఈ టీకా తీసుకోవాలని ఆయన తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.

**మహిళా దినోత్సవం సందర్భంగా టీకాకరణ ప్రారంభం :** ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ టీకాకరణ



కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రెండవ అతిపెద్ద క్యాన్సర్ అని ఆయన తెలిపారు.

**మార్చి 31 వరకు ప్రత్యేక టీకాకరణ :** మార్చి 31 వరకు జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ టీకాలు వేస్తారని తెలిపారు. అనంతరం ఏప్రిల్ 1 నుండి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా ఈ టీకాకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.

**వైద్య సిబ్బందికి సత్కారం :** ఈ సందర్భంగా హెచ్‌పీవీ టీకా అవగాహన పోస్టర్లు, పాఠశాల ఆరోగ్య కార్యక్రమం పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సేవలు అందిస్తున్న వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను శాలువాలతో సత్కరించారు. ఆశా కార్యకర్తలకు యూనిఫాం చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్, జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శేఖర్, పీడియాట్రిషన్ డాక్టర్ రోహిత్, జిల్లా టీకాకరణ అధికారి డాక్టర్ సురేష్ బాబు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సృజన, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలాచారి తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా తీసుకోవాలి: - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పునుంతల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హెచ్‌పీవీ (హ్యూం) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రముఖ సీనియర్ వైద్యులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో కీలకమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 9 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. క్యాన్సర్‌కు కారణమయ్యే వైరస్‌ల నుంచి రక్షణ కల్పించే ఈ టీకాను ప్రతి ఆడబిడ్డ తప్పనిసరిగా వేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వాలు అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మహిళా వైద్యులు డా. వాణి, డా. స్వప్నలతో కలిసి కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళల ఆరోగ్యం, భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు, జిల్లా వైద్యాధికారి డా. రవికుమార్, డీఐఓ డా. సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఫార్మసీ ఆఫీసర్ కుమారచారి, నర్సింగ్ ఆఫీసర్లు సుశీల, నిర్మల, విజయ, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## సంపూర్ణ పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్ చిగుళ్ల కోటయ్య.



**పదర. సూర్య న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలో ఆదివారం నాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు అమ్రాబాద్ సర్పంచ్ చిగుళ్లకోటయ్య సంపూర్ణ పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిగుళ్ల కోటయ్య మాట్లాడుతూ తడి చెత్త. పొడి చెత్త వేరు చేసి మీ ఇండ్ల వద్దకు వచ్చే గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేయాలని. అదేవిధంగా ఇండ్లల్లో వాడిన నీళ్లు బజార్లోకి రాకుండా ఇంకుడు గుంతలు తీసుకొని సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమానికి సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో అమరేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ తిప్పర్తి శ్రీనివాస్. మాజీ వార్డు సభ్యులు జగన్. వెంకటేశ్వర్లు. గ్రామపంచాయతీ సిబ్బంది ఇసాక్. అయూబ్. తదితర గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, పాన్‌గల్
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు
నారాయణపేట్ జిల్లా : నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757